# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 22 మే, 2025 | పేజీలు : 08


## విద్యను వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు..

-ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** విద్యను వ్యాపారం చేస్తు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ డిమాండ్.ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలను మూసివేయాలని ఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా విద్యాశాఖ ఏడి వెంకటేశ్వరర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జీవో నెం.42 ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకే ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులను తీసుకోవాలని అన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే శ్రీ చైతన్య విదా సంస్థల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చేప్పి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఫీజు నియంత్రన కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల పెద్ద ఎత్తున ఆందోన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నవీన్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల
# ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం/ హనుమకొండ :** రాజీవ్ వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మండల అభివృద్ధి అధికారుల తో రాజీవ్ యువ వికాసం, ఉపాధి హామీ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని. క్యాటగిరి వైజ్ గా, రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి జూన్ 24 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారులు జాబితాను అందించాలని ఆమె తెలిపారు జిల్లాలో 10565 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు 50 వేల లోపు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలచే ఎంపిక పూర్తి చేసి మే 24 వరకు తుది జాబితాను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు, అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్ రెండు నాటికి లబ్ధిదారుల కు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు ఇందుకు గాను పూర్తిస్థాయిలో అధికారులు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా లక్ష్యంగా ఎంచుకున్న 7675 పని దినాలకు గాను ఇప్పటివరకు 3645 పని దినాలు పూర్తి చేయడం జరిగిందని రుతుపవనాలు ముందే వచ్చే అవకాశం ఉన్నందున జూన్ 15 నాటికి లక్ష్యాన్ని అధిగమించి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణం, కిచెన్ షెడ్లు పనులు కూడా పూర్తి చేయాలని కిచెన్ షెడ్లలోని వ్యర్థ పదార్థాలు వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో గ్రేటర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డిఓ మేన శ్రీను, పిడి హౌసింగ్ రవీందర్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఎల్డిఎం శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉనికిచర్ల గ్రామానికి
# పట్టణ రూపం తీసుకొస్తా

జాతీయ రహదారి నుంచి ఉనికిచర్లకు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు
రూ. 1.05 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన

వివరాలు మెయిన్‌లో...



## కుటుంబ సమేతంగా పుష్కర స్నానం
# జిల్లా కలెక్టర్ పుష్కర స్నానం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో 7వ రోజు కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఉదయం కుటుంబ సమేతంగా త్రివేణి సంగమ నదీతీరంలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 15న ప్రారంభమైన సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పుష్కర స్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుంటున్నట్లు తెలిపారు. పుష్కరాలు భక్తి శ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తున్నాయని, భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించడం వల్ల ఆధ్యాత్మికంగా శుభ ఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులంతా నియమ నిష్ఠలతో,శాస్త్రోక్తంగా పుష్కర స్నానాలు చేయాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్ కుటుంబం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో కలెక్టర్ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందించి, స్వామి వారి శేష వస్త్రలతో సన్మానించారు. అనంతరం క్షేత్రంలో భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, పుష్కరాలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భక్తులు వాహనాల ద్వారా అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనంగా పార్కింగ్ స్థలాలను కూడా గుర్తించనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.





## మెరుగైన వైద్య సేవలు అందించి
# ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. హాస్పటల్‌లో అన్ని సేవలు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు.అనంతరం కలెక్టర్ హెచ్ఓడీలు, వైద్యులతో సమావేశమై వారితో చర్చించారు. తదనంతరం నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలను సందర్శించి పర్యవేక్షించారు. ఈ తనిఖీలో కళాశాల ప్రిన్సిపల్ గోపాల్‌రావు, డీఆర్డీవో వసంత, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజు రెడ్డి లు మాట్లాడుతూ.. దేశం కోసం ప్రజల కోసం వారి కుటుంబం ఎన్నో త్యాగాలు చేసారన్నారు. భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాయకులు శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, ఉదయ్, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్, సురేష్ నాయక్, నరేష్, లలిత నర్సింగ్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం బచ్చు రాజ్ పల్లి గ్రామానికి చెందిన జంగిటి స్వామి అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. వారి కటిక పేదరిక పరిస్థితిని గమనించి లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ సమాచారం తెలియజేయగా బుధవారం రోజున మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఈ పేద కుటుంబాన్ని మీరు అందించిన సహాయం ఎన్నటికీ మర్చిపోలేనిది పేద కుటుంబాలముఖంలో చిరునవ్వు కొరకు మీరు పడుతున్న ఈ కష్టం ఎన్నటికీ వృధా కాదు అని ఈ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉంటాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్, ఆంజనేయులు, గ్రామస్తులు యువకులు బోడపట్ల శ్రీనివాస్, ప్రవీణ్, రామచంద్రం, దేవుని మహేష్ స్వామి, శ్రీకాంత్, రాజు, లీల గ్రూప్ సభ్యులు సురేష్ నాయక్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల ఊరేగింపు



**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండలం పరిధిలోని నాగ్సన్‌పల్లి లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం బోనాల ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలకు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ మండలం జాలిగామలో బుధవారం ఐకేపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అకాల వర్షాలతో తడిచిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలువ ఉండగా, వెంటనే లారీలను రప్పించి మిల్లులకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వలు వెంటనే మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. ఆకస్మికంగా వచ్చే వర్షం నుండి ధాన్యాన్ని కవర్లతో కప్పి తడవకుండా చూడాలని, తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కాబట్టి ఆలస్యం చేయకుండా తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు రవాణా చేయాలని నిర్వహకులను ఆదేశించారు. అనంతరం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డు సందర్శించి జాలిగామ గ్రామానికి చెందిన పెద్ద రైతు సుధాకర్ సుమారు 30 ఎకరాలలో వరిధాన్యాన్ని పండించగా జిల్లా అదనపు కలెక్టర్ అభినందించి శాలువాతో సన్మానించారు. కాగా జిల్లా అదనపు కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సామర్థ్యాల పెంపుదలపై రెండవ రోజు శిక్షణ



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రం లోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ వృత్యంతర శిక్షణ కార్యక్రమం రెండో రోజు కూడా కొనసాగింది. దీనిలో భాగంగా తెలుగు ఆంగ్ల గణిత పరిసరాల విజ్ఞానం విషయాలకు సంబంధించిన సామర్థ్యాల పెంపుదల కోసం శిక్షణా తరగతులు రిసోర్స్ పర్సన్స్ చే సెషన్ల వారిగా అందించబడ్డాయి. పిల్లలలో మౌలిక భాష గణిత పరిసరాల విజ్ఞాన శాస్త్ర భావనలను విద్యార్థులలో పెంపొందించడం కోసం పాఠశాల విద్యాశాఖ ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని కోర్సు డైరెక్టర్గా, వ్యవహరిస్తున్న నిజాంపేట మండల విద్యాధికారి సొంగని యాదగిరి తెలిపారు. అలాగే రానున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన పద్ధతులు మార్చుకోవాలని, విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలను వెలికితీయుటకు కృత్యాలను అవలంబించాలని, వార్లు శాస్త్రీయ నైతిక విలువలు పెంపొందించాలని గెస్ట్ లెక్చరర్ గా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్యాంసుందరచారి ఉపాధ్యాయులకు మోటివేషనల్ క్లాసు ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు దేశపతి మోహన్, వెంకటేష్, మహేశ్వర్, సాగరిక, స్వప్న, రాజశేఖర్, పరశురాములగౌడ్, శ్రీకాంత్,వివిధ పాఠశాలల నుండి శిక్షణ కోసం విచ్చేసిన ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆరుగాలం కష్టించిన పంట వానపాలు

### లారీలు రాక తిప్పలు?

### టార్పాలిన్లు అందివ్వని నిర్వాహకులు?

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** రైతు ఆరుకాలం కష్టించి పండించిన పంటకు ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల ఆరబెట్టి కుప్పచేసి కాంట అయ్యే సమయానికి అకాల వర్షానికి తరిసి ముద్దయినాయి. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద రైతులు లారీల కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు. రెండు లారీలకు సరిపోవడం ధాన్యం బస్తాలు ఉన్నప్పటికీ ఆ ధాన్యం బస్తాలను రైస్ మిల్లు లోకి తరలించడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ అకాల వర్షాలు నేపథ్యంలో చేతికి వచ్చిన పంటను కండ్లముందే అకాల వర్షానికి తడిసిపోతుంటే రైతుల బాధలు వర్ణనాతీతం?, సొసైటీ నిర్వాహకులు రైతులకు ఎలాంటి టార్పాలిలను అందివ్వడం లేదని తమ వద్ద ఉన్న టర్పాలిన్ లు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ నిర్వాహకులు శరవేగంగా కొనుగోలు జరపాలని వేడుకుంటున్నారు.

# కక్ష సాధింపు చర్యలకు తగిన మూల్యం తప్పదు

### బిఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొట్టాల యాదగిరి ముదిరాజ్



ప్రజాపక్షం/గజ్వేల్:ప్రపంచం లోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టుగా చరిత్రకెక్కిన కాళేశ్వరం నిర్మాణంలో అవినీతి పేరిట గులాబీ అధిపతి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని బిఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ వైస్ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ విమర్శించారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ధాన్యం దిగుబడిలో రాష్ట్రం ఆదర్శంగా నిలువగా, కెసిఆర్ ప్రత్యేక కృషి ఫలితంగా దేశానికి తెలంగాణ రైతు అన్నం పెట్టే స్థితికి చేరుకున్నట్లు స్పష్టం చేశారు. అయితే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు నివారించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయగా, జీర్ణించుకోలేని సీఎం రేవంత్ రెడ్డి గులాబీ అధిపతి కేసిఆర్ పై కక్షగట్టి కుట్రపూరిత చర్యలు చేపడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ 80 వేల కోట్లతో చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులో చిన్న చిన్న లోపాలు సహజమని, అయితే వాటిని సాకుగా చూపుతూ కోడిగుడ్డుపై కాంగ్రెస్ ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణంతో అధిక దిగుబడి రాగా, వరి ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసినట్లు తెలిపారు. ఓవైపు అకాల వర్షాలు పడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవని, అన్నదాతలు రోడ్లపై ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి అమలులో చేతులెత్తేయగా, గత ప్రభుత్వ పథకాలు సైతం అమలు చేయలేని దుస్థితికి చేరుకున్నట్లు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచాల్సిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా డైవర్ట్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములు రైతులకు పట్టాలు అందించి పొజిషన్ చూపించగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో ఆ రైతులను అటవీ, విద్యుత్ అధికారులు వేధిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టులు, చట్టాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులపై ఎన్ని అక్రమ కేసులు బనయించినా నిర్దోషిగా బయటపడడం ఖాయమని వివరించారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన 11 అంకెల రైతు రిజిస్ట్రేషన్ కార్డును సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా ప్రభుత్వ పథకాలు ప్రతి రైతుకు నేరుగా అందుతాయన్నారు. దానికి కావాల్సిన ధ్రువపత్రాలు ఆధార కార్డు, పట్ట పాస్ బుక్, లింక్ అప్ మొబైల్ నెంబర్ ను వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందివ్వలన్నారు. ఇప్పటికే వివిధ గ్రామాల్లో అధికారులు రైతుల నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభించడం జరిగిందన్నారు.

## నిజాంపేట లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో గల బస్ స్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశం కోసం ప్రజల కోసం వారి కుటుంబం ఎన్నో త్యాగాలు చేసారన్నారు. భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకట్ గౌడ్, కొమ్మట బాబు, గరుగుల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, బక్కల్లో నర్సింలు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుపాక సబ్ స్టేషన్ కు ప్రహరీ గోడ నిర్మించండి

### మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న కొడపాక . సబ్ స్టేషన్ కు ప్రహరీ గోడ నిర్మించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కొడుపాకలో పాఠశాల సమీపంలో ప్రమాదకరంగా ఉన్న సబ్ స్టేషన్ కు సందర్శించన అనంతరం పాపన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రమాదకరంగా ఉన్న సబ్ స్టేషన్ కు విద్యుత్ శాఖ, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చొరవ తీసుకొని వెంటనే మంజూరు చేయాలన్నారు. సబ్ స్టేషన్ లో కనీసం నేలపై కంకర రాళ్లు లేకపోవడంతో ఎర్తింగ్ వల్ల చుట్టుపక్కల వారి కూడా ప్రమాదకరంగా మారిందన్నారు. రాష్ట్రంలోనే పాఠశాలకు సమీపంలో ఉన్న ఏకైక సబ్ స్టేషన్ కోడు పాక సబు స్టేషన్ అన్నారు. విద్యార్థులతోపాటు మూగజీవాలకు కూడా చాలా ప్రమాదకరంగా ఉందన్నారు. వెంటనే సంబంధిత మంత్రి జోక్యం చేసుకొని మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వారి వెంట టిఆర్ఎస్ నాయకులు వెంకటేశం గుప్తా, నవీన్ గౌడ్, ఎంకోబా తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వపాఠశాలలో ప్రైవేటుకు దీటుగా బోధన

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండలంలో ని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలతో పాటు ప్రైవేటుకు దీటుగా బోధన చేయాలి బోధన చేయాలని ఉపాధ్యాయులు సమయపాలపన పాటించాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు బధవారం రేగోడు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు ఇచ్చారు శిక్షణలో నైపుణ్యాలను మెరుగుపరచుకొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధన చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురునాథ్ సీఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పోయిందని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండలంలోని మక్త వెంకటాపురం గ్రామానికి చెందిన నీరుడి జ్ఞనేశ్వర్ తండ్రి భూమ య్య సం 29 గత కొన్ని సంవత్సరాలు గా మిషన్ భగీరథ లో పని చేస్తున్న సం దర్భంగా పెండింగ్ కేసు ఉండడం వల్ల ఉద్యోగం నుంచి తొలగించారు అప్పుల బాధని తట్టు కోలేక అతను పొలంలో వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయ నట్లు భార్య మనస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నామని ఎస్సై పోచయ్య తెలిపారు.

## రైతులకు అందుబాటులోకి సబ్సిడి విత్తనాలు..

-ఏవో సంతోష్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** రైతులు తమ పంట పొలాల్లో వేసేందుకు జనుము,జీలుగ వంటి సబ్సిడి విత్తనాలు మండల కేంద్రం లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో అందు బాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి సంతోష్ బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు.జనుము 40 కిలోల సంచికి రూ.2510,జీలుగ 30 కిలోల సంచికి రూ.2138 అని తెలి పారు.మండలంలోని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిఎం సహాయ నిధితో ఆర్థిక చేయూత

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఆనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చేరిన పేదలకు సిఎం సహాయ నిధి ఆర్థిక చేయూత నిస్తుం దని మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. బుధవారం తన నివాసంలో బాధితులకు మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చె క్కులను అందజేసిన సందర్భంగా మాట్లా డారు. మండలంలోని గొల్లపల్లి గ్రామా నికి చెందిన ఆరుట్ల అశోక్‌రెడ్డికి రూ.49. 500,బాల్‌రెడ్డికి రూ.51.500 సిఎంఆర్ ఎఫ్ ద్వారా మం జూరైన చెక్కులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పం చ్ మహేందర్, కొండపోచమ్మ మాజీ చైర్మన్ ఉపేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు పాడి గేదే మృతి

**ప్రజాపక్షం/కొహెడ:** పిడుగు పాటుకు పాడి గేదే మృతి చెందిన ఘటన కొహెడ మండలంలో మంగళవారం చోటు చేసు కుంది.రైతు బస్వాపూర్ గ్రామానికి చెంది న పాడి రైతు వర్కోలు సుధాకర్ కథనం మేరకు రోజులాగే తన వ్యవసాయ పొలం వద్ద పాడి గేదే ఉంచాడు.తెల్లవారుజాము న వచ్చేసరికి కిందపడి ఉండడంతో సం బంధిత పశువుల వైద్యాధికారికి సమా చారం అందించినట్లు తెలిపారు.సోమవా రం రాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడి గేదే మృతి చెందినట్లు తెలుసుకున్నారు. ఆకస్మికంగా పాడి గేదే మృతి చెందడంతో సుమారు 85 వేల రూపాయలు నష్టం జరి గిందని బాధిత రైతు కుటుంబ సభ్యులు కన్నీరు అవుతున్నారు.తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

## పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసినది రాజీవ్ గాంధీ

ఎంపి సురేష్ షెట్కార్ , మాజీ మంత్రి చంద్రశేఖర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణం లోని భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఎంపి సురేష్ షెట్కార్ ,ఇంచార్జీ చంద్రశేఖర్‌లు కాంగ్రెస్ ముఖ్యనాయకులతో కలిసి ఆయన రాజీవ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడ న్నారు. భారతావనికి తగిన సాంకేతిక ఐటి విప్లవం యువ తలో నూతన ఆశలోనూరి పోసిన వ్యక్తి అన్నారు. గ్రామీణ అభివృద్ధి ,విద్య, ఆరోగ్యం, రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గద ర్శకంగా నిలుస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిం చిన రాజీవ్ గాంధీ గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరి చారన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తు కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంత్‌రావుపాటిల్, శ్రీనివాస్ రెడ్డి, రామలింగారెడ్డి, మక్సూద్,అహ్మద్, కండేం నిర్సింలుతో పాటు ఆర్షద్ అలీ, సామెల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంలో ఉపాధ్యాయులు కీలకం



**ప్రజాపక్షం/కొండపాక:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమో దు సంఖ్య పెంచి బలోపేతం చేయడంలో ఉపాధ్యా యుల పాత్ర కీలకమైందని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణరావు తెలిపారు.కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి ఉపా ధ్యాయుల శిక్షణ శిబిరాన్ని బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి పలు సూచనలు చేశారు. ఐదు రోజుల శిక్షణ అనుభవంతో సంవత్సరం అం తా పిల్లలకు విద్య అందించి విజ్ఞానాన్ని పెంపొందిం చాలని సూచించారు.బోధన ఆకర్షణీయంగా ఆహ్లాదక రంగా ఉండాలన్నారు. పాఠం చెప్పడం కాదు ఎంత వరకు నేర్చుకున్నారనేది అవసరమన్నారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలు పాఠశాల్లో అమలు చేసి మంచి ఫలితాలు సాధిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఈఓ బచ్చలి సత్తయ్య, రిసోర్స్ పర్సన్‌లు సత్యకృష్ణ, రాంచంద్రం, శ్రీనివాస్, రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టెక్నాలజీకి అనుగుణంగా విద్యాబోధన చేయాలి




**ప్రజాపక్షం/కొండపాక:** వేసవిలో ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య ఎఫ్ఎల్ఎన్ రెండవ రోజు దుద్దెడలో జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని సిద్దిపేట డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు.శిక్షణ శిబిరాన్ని ఉద్దే శించి డిఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న టెక్నాలజీ అనుకూలంగా తమ విద్యా బోధనను మెరుగుప రచకోవాలని, ప్రస్తుత ఏఐ టెక్నాలజీకి అనుబంధంగా అప్డేట్ అవ్వాలన్నారు.ప్రభుత్వం పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమంలో విద్య బోధన జరగాలని అన్ని పాఠ శాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టింది.ఈ సంవ త్సరం ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి మండలంలోని పాఠశాలల్లో శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నైపు ణ్యంతో కూడిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత రెండు జతల యూనిఫామ్స్, మధ్యాహ్నం భోజ నము అందిస్తుంది.ఈ సంవత్సరం పాఠశాలల్లో గత సంవ త్సరం కంటే ఎన్రోల్మెంట్ పెంచాలని, ప్రభుత్వం క్వాలిటీ విద్యను అందించడంలో భాగంగా ఐదు రోజుల వృత్తి నైపుణ్య ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఏర్పాటు చేసిందని, ఈ శిక్షణ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలకు పునర్ వైభవం తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, రిసోర్స్ పర్సన్‌లు, పిఎస్‌హెచ్ఎం ఉపాధ్యాయులు, ఎంఐఎస్‌సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం

**ప్రజాపక్షం/కొహెడ:** స్థానిక కొహెడ ఉన్నత పాఠశాలలో కొహెడ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులకు ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.శిక్షణ కార్యక్రమంలో రెం డవ రోజైన బుధవారం ఉపాధ్యాయులకు వివిధ అంశాల పట్ల రిసోర్స్ పర్సన్లు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్ష ణకు 91 మంది ఉపాధ్యాయులు హాజరు అయ్యారు.ఉపా ధ్యాయులు విద్యార్థులలో మౌలిక భాషా, గణిత సామర్ధ్యా లను ఏ విధంగా వెలికితీయాలో, పీరియడ్ ప్లాన్, లెసన్ ప్లాన్, పాఠ్యప్రణాళికలను ఏ విధంగా తయారు చేసుకో వాలో, విద్యార్థులలో నైతిక విలువలు, సంస్కృతి, సాంప్ర దాయలు, దేశభక్తి, హాస్యం, సామాజిక స్పృహ, సృజనా త్మకత, భాషాభివృద్ధి, ఆత్మవిశ్వాసం తదితర విషయాలు విద్యార్థులలో ఏ విధంగా పెంపొందించాలి అనే అంశా లపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సంద ర్భంగా మండల విద్యాధికారి రాళ్ల బండి పద్మయ్య మాట్లా డుతూ ఐదు రోజుల శిక్షణ.

కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు చెప్పే సబ్జెక్టు వారి అంశాలను చక్కగా నేర్చుకొని, తమ పాఠశాలలలో అమలు పరిచి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమా నికి రిసోర్స్ ప ర్సన్‌లుగా దామోదర్, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, సురేందర్‌రెడ్డి, శంకర్, గణేష్, హరిప్రసాద్, బలేశం, వ్యవహరించారు.

## చట్టలపై అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ న్యాయవాధి కవిత దేవి

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** చట్టలపై అవగాహన కలిగి ఉండాలని,సీనియర్ న్యాయవాధి కవిత దేవి అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో చట్టలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జీ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మేన్ కవిత దేవి నిర్వహించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. సాధా రణ చట్టలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెంచాలని ,దానికి తగినంత కృషి చేయాలని న్యాయ మూర్తి సూచించారు.బాల కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని ,బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించినప్పుడే పాఠశాలో హాజర శాతం పెరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎంఈఓ బస్వరాజ్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ఎవరైనా అసాంఘిక కార్యకలపాలకు పాల్ప డితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ శంక ర్రావు అన్నారు.బుధవారం మండల పరిధిలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి కోళ్ళ ఫాంలల్లో పని చేస్తున్న వలస కూలీల గుడా లను పరిశీలించారు.అనంతరం గుత్తేదారులకు తగు సూచనలు తెలిపారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అను మతులు లేకుండా అక్రమంగా మట్టి,ఇసుకను రవాణ చేస్తే,గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేసి విక్రయిం చిన ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా గ్రామాల్లో నేర నియంత్ర ణను నివారించేందుకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



**ప్రజాపక్షం/దుబ్బాక:** దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , దుబ్బాక మార్కెట్ కమిటీ మాజీ వైవస్ చైర్మన్ ఆకుల దేవేందర్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం దుబ్బా కలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళీల్పరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరవలేమని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు అనంతుల శ్రీనివాస్, భూపతి, సాయి, రవి, తదిత రులు ఉన్నారు.అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కమలాకర్ తదితరులు ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కొమురవెల్లి మండల కేంద్రానికి చెంది న చిక్కుడు సత్తయ్యకి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు.సీఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని బాధిత కుటుంబానికి సూచించారు.ఈ సందర్భంగా బాధితురాలికి, వారి కుటుంబానికి అండగా ఉండి సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.

## బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన లైయన్స్ క్లబ్ సభ్యులు

ప్రజాపక్షం/ హత్నూర: బాలికలకు చేసిన లైన్స్ క్లబ్ సభ్యులు సైకి ళ్లను పంపిణీ చేశారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధి లోని సికింద్లపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో బాలికలకు లయిన్స్ క్లబ్ ఆఫ్ హైదారాబాద్ నార్త్ వారి ఆధ్వర్యంలో ఆరు సైకి ళ్లను పంపిణి చేశారని లయిన్స్ క్లబ్ సభ్యులు రమేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదారాబాద్ నార్త్ వారి ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటు వంటి బాల బాలికలు ప్రయాణ సౌకర్యార్థం సైకిళ్లను పంపిణి చేయడం జరిగిందని సామాజిక కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుండి సేవలు చేసేది కేవలం లైన్స్ క్లబ్ హైదారాబాద్ నార్త్ జోనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు మధు, సుదాకర్ తదిత రులు పాల్గొన్నారు.

# నక్సల్స్ దాడుల్లో నిపుణుడు నంబాల కేశవరావు

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలోని అంబూజ్‌మడ్‌లో బుధవారం ఉదయం జరిగిన నక్సల్స్ ఎన్‌కౌంటర్‌లో 27 మంది నక్సల్స్‌తో పాటు మావోయిస్టు సెంట్రల్ కమాండర్ నంబాల కేశవరావు మృతి చెందినట్లు తెలుస్తున్నది. జట్లూర్ ప్రాంతంలో డిఆర్‌జి ఉమ్మడి దళాలు, నక్సలైట్ల మధ్య అడపాదడపా ఎన్‌కౌంటర్‌లు జరుగుతండగా బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నక్సలైట్ ఇంజనీర్‌గా పేరు పొందిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించాడని చెబుతున్నారు. బసవరాజు బాంబులు తయారు చేయడంలో, ఆకస్మిక దాడులు చేయడంలో నిపుణుడు. కాగా బసవరాజు హత్యను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్‌లో ధృవీకరించారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పోస్ట్ చేస్తూ ఆయన నక్సలిజాన్ని అంతం చేసే పోరాటంలో ఒక చారిత్రాత్మక విజయం సాధించామని, ఛత్తీస్‌గఢ్ లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో, భద్రతా దళాలు 27 మంది భయంకరమైన నక్సలైట్లను హతమార్చాయని, వారిలో సిపిఐమావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు, నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారని తెలిపారు.కాగా నక్సలిజంపై భారతదేశం చేస్తున్న మూడు దశాబ్దాల పోరాటంలో మన దళాలు జనరల్ సెక్రటరీ స్థాయి నాయకుడిని చంపడం ఇదే మొదటిసారి అని, ఈ విజయానికి మన ధైర్య భద్రతా దళాలు, ఏజెన్సీలను అభినందిస్తున్నానని హోంమంత్రి పేర్కొన్నారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54 మంది నక్సలైట్లను అరెస్టు చేశారని, 84 మంది నక్సలైట్లు లొంగిపోయారని, 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని అంతం చేయాలని మోడీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు.

**నక్సలైట్ ఇంజనీర్ బసవరాజు ఎవరు?**

నక్సలైట్ నాయకుడు బసవరాజు అసలు పేరు నంబాల్ల కేశవరావు. అతను ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం నివాసి. బసవరాజు నక్సలైట్లలో నంబర్ వన్ అధికారి. అతను ఇంజనీరింగ్ చదివాడు. బాంబులు తయారు చేయడంలో, ఆకస్మిక దాడులు చేయడంలో నిపుణుడు. బసవరాజు వరంగల్ లోని రీజినల్ ఇంజనీరింగ్ కళాశాల నుండి బి.టెక్ చేసాడు.కాగా బసవరజు ఎప్పుడూ తన వెంట ఏకే 47 రైఫిల్ ఉంచుకునేవాడు.నిఘా నివేదికల ప్రకారం బసవరాజు వయస్సు 71 సంవత్సరాలు. అతను 1987లో బస్తర్ అడవులలోని ఎల్‌టిటిఈ శిబిరంలో శిక్షణ పొందాడని చెబుతారు. అతన్ని ప్రకాష్, కృష్ణ, విజయ్, దర్పు నరసింహా రెడ్డి, నరసింహ అనే పేర్లతో కూడా పిలుస్తారని చెబుతున్నారు.

**నంబాలపై పారితోషికం 5 కోట్లు**

బసవరాజు 5 రాష్ట్రాలలో చురుగ్గా ఉండేవాడని, అతను ఛత్తీస్‌గఢ్‌తో పాటు జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాలలో చురుగ్గా ఉన్నాడని, దానికి తోడు, ఈ ఐదు రాష్ట్రాలు వేర్వేరు రివార్డులను ప్రకటించాయి. అన్ని రాష్ట్రాల నుండి అతనిపై దాదాపు రూ.5 కోట్ల రివార్డు ఉంది.5 కోట్ల రూపాయల బహుమతితో చంపబడిన నక్సల్స్ ఇంజనీర్ బసవరాజు, బాంబు తయారీ, ఆకస్మిక దాడులలో నిపుణుడుగా పేరు పొందారు.

## మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కలిసి చదువుకున్న స్నేహితుడు అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి ఎంతో కొంత సహాయం చేయాలనే ఉద్దేశంతో 199899 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులందరు రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన కాల్వ రాజు గత వారం రోజుల క్రితం మృతి చెందగా అనికి ముగ్గరు కూతుళ్లు ఉండడంతో స్నేహితులు రూ.50వేలను ఫిక్స్‌డిపాజిట్లు వారి కూతురు మీద ఫిక్స్ చేసి వారికి అందించడం జరిగింది. దీంతో స్నేహితులను గ్రామస్థులు అభినందించారు.

# సిపిఐ మహాసభల సందర్భంగా జీపు జాత



**ప్రజాపక్షం/ కమలాపూర్:** భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించి బ్రిటిష్ వలస పాలకుల వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి స్వతంత్ర్యం సాధించడంలో మరుపు లేని త్యాగాలు చేసిందని సిపిఐ మండల కార్యదర్శి నకీర్తన ఓదెలు అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పార్టీగా ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోని మన జిల్లాలో పేదల హక్కుల సాధనకై అనేక త్యాగాలు చేసిందని అందులో భాగంగానే కమలాపూర్ లో జీపు జాత కళాకారులు కలం నృత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ... కామ్రేడ్ పాడి మల్లారెడ్డి మొదలుకొని అనేక మంది జిల్లాలో చేసిన వారిలో ఉన్నారు. మన ప్రాంతంలో భూ సంస్కరణలు అమలు చేయాలని, పేదలకు వేలాది ఎకరాల భూమి పంపిణీ చేసి వ్యవసాయ కూలీలుగా కూలి రేట్లు పెంచాలని, రైతు సంక్షేమం కోసం తాగునీటి కోసం ఉచిత విద్యుత్ సరఫరా కోసం గిట్టుబాటు ధరల కోసం రైతులకు అండగా నిలిచిందన్నారు. ఇంతటి ఘన చరిత్ర ఉన్న సిపిఐ తన 100 సంవత్సరాలు ఆపేభవ చారిత్రక సందర్భంగా హన్మకొండ జిల్లాలోని 13 మండల కేంద్రంలో ప్రతినిత్యం వహనిస్తున్న వచ్చే ప్రతినిధులతో రెండు రోజుల పాటు జరిగే ఈ మహసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గోలె మహేందర్, కొట్టపాక రవీందర్, రవన్న కళాకారులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండలో బుధవారం ఘనంగా హనుమాన్ శోభాయాత్ర జరిగింది. పద్మాక్ష రోడ్డులో గల హనుమద్గిరి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుండి హనుమాన్ శోభాయాత్ర ఉదయము ప్రారంభించుకొని అక్కడి నుండి హనుమకొండ చౌరస్తా చౌరస్తా నుండి మళ్ళీ ఆంజనేయస్వామి దేవాలయం వరకు రావడం యాత్ర సాగింది. ఈ ఊరేగింపులో దాదాపుగా 300 మంది స్వాములు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో హనుమాన్ దీక్ష సేవాసమితి అధ్యక్షులు గందె కృష్ణ, ఉపాధ్యక్షులు కర్రు దశరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, సీతా సమ్మయ్య, తోట ప్రకాష్, జగదీష్, పోల్ లక్ష్మణ్, నారాయణ, సత్తు ప్రభాకర్, జూలూరి శ్రీనివాస్, స్వాములు అందరూ పాల్గొని ఈ యొక్క శోభాయాత్ర విజయవంతం చేశారు.

# వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని పాలకుర్తి, ఈరవెన్ను గ్రామాలలో బుధవారం జరిగిన వివాహ వేడుకలలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. పాలకుర్తికి చెందిన గాదెపాక శ్రీనివాస్‌రజితల కుమార్తె వైష్ణవిఅశోక్ వివాహం రెడ్డి గార్డెన్‌లో జరిగింది. అదేవిధంగా ఈరవెన్ను గ్రామానికి చెందిన గోనె సునీతమహేందర్‌రెడ్డి కూతురు గోనె మానసఅనిల్‌రెడ్డి వివాహం ఈరవెన్ను గ్రామంలో జరుగగా వారి వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు పి నవీన్‌కుమార్, సొసైటీ చైర్మన్ బి అశోక్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరావు, నాగిరెడ్డి, రాంబాబు, సుందర్ రాంరెడ్డి, ఎల్లయ్య, గణేష్, వేణు, శ్రీనివాస్, సోంమల్లు, నర్సయ్య, తదితరులున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులు



**ప్రజాపక్షం/హనుమకొండ:** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, ఇతర అంశాలపై శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, అభివృద్ధి పనుల పురోగతిని గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. దాదాపుగా అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ల ఇవ్వడం పూర్తికావచ్చింది అని పేర్కొన్నారు. అదేవిధంగా వరద నష్ట ప్రభావంతో 27 అంగన్వాడీ కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 24 అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జయంతి, సిపిఓ సత్యనారాయణరెడ్డి, పి ఆర్ ఈఈ ఆత్మ రావ్, ఈ ఈ నరేందర్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు రిజర్వాయర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని చెన్నూరు రిజర్వాయర్‌ను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి బుధవారం పరిశీలించారు. రిజర్వాయర్ యొక్క నీటి నిల్వ స్థితి ప్రస్తుత పరిస్థితులు, సాగునీటి సరఫరా సామర్థ్యం, భవిష్యత్ అవసరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు సాగునీటి కొరత లేకుండా చూసే క్రమంలో రిజర్వాయర్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రిజర్వాయర్ నిర్వహణ కోసం అవసరమైన అభివృద్ధి పనులకు తగిన నిధులు కెటాయించేందుకు ప్రభుత్వం దృష్టి సారించనుందన్నారు. ఆమె వెంట కారుపోతుల శ్రీనివాస్, రైతులు, తదితరులున్నారు.

## మాజీ వైస్ ఎంపిపికి పితృవియోగం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలోని తాజా మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి తండ్రి రేవ నర్సింహారెడ్డి (75) బుధవారం అకాల మరణం పొందారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా వివిధ పార్టీల నాయకులు కూడా పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు మురళీధర్‌యాదవ్, బీజేపీ మండలాధ్యక్షులు పెద్దపులి రవి,

# నెక్కొండ లో రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

ప్రజాపక్షం/నెక్కొండ : వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాహుల్ గాంధీ వర్ధంతిని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మే 21 రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని రాజీవ్ గాంధీ సెంటర్లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రప టానికి పలువురు పూలమాలవేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు రాజీవ్ గాంధీ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ తాను ప్రధానిగా ఉన్న రోజుల్లో నే భారత దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని దేశానికి తీసుకొచ్చారని, మన దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. అలాగే మన దేశంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారు అన్నారు.ఆయన ముందుచూపుతో భారత దేశంలో



తీసుకువచ్చిన ఐటి విప్లవం వలనే నేడు భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తున్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్య క్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ రామలింగేశ్వర ఆలయ, ఆంజనేయ స్వామి దేవాలయల చైర్మన్లు కొమ్మా రెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు మాదాటి శ్రీని వాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ ఖలీల్, కొత్తపల్లి రత్నం, రావుల మైపాల్ రెడ్డి , ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, మాజీ టెలిఫోన్ డైరెక్టర్ కొల్లి వెంకట సుబ్బారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు చల్లా శ్రీపాల్ రెడ్డి, భానోత్ శంకర్, చల్లా పాపిరెడ్డి, ఎండి అన్వర్,ఎస్ కె షబ్బీర్, దూదిమెట్ల రాజు, ఎండి.ఇబ్రహీం ఖాన్, మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభావంగా హనుమాన్ ఇరుముడులు

ప్రజాపక్షం/మంగపేట : మండలంలో హనుమాన్ మాలధారణ ధరించిన హనుమాన్ స్వామి భక్తులు బుధవారం కమలాపురం మంగపేట రాజుపేట గ్రామా లలో శ్రీ హనుమాన్ దేవాలయాల్లో గురు స్వాముల ఆధ్వర్యమంలో అంగరంగా వైభావంగా ఇరుముడుల కార్యక్రమం జరిగింది. కుల బేదాలకు అతీతంగా హనుమాన్ మాలను ధరించి 41రోజులు హనుమాన్ జై శ్రీరామ్ నామాలతో దీక్షను పూర్తి చేసి బుధవారం ఇరు ముడులు కట్టుకొని కొండగట్టు వేములవాడ భద్రా చలం యాదగిరిగుట్ట పరిసర ఆంజనేయ ఆలయాలకు వెళ్లి ఇరుముడులు సమర్పించి రాష్ట్ర దేశ ప్రజలు కుటుంబ సభ్యులు అందరం బాగా ఉండాలని కోరు కుంటూ మొక్కులు తీర్చుకుంటారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

ప్రజాపక్షం/మంగపేట : రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచ నల మేరకు బుధవారం మంగపేట మండల కేంద్రంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుళ్ళ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై స్వర్గీయ భారత మాజీ ప్రధాన మంత్రి భారత రత్న రాజీవ్ గాంధీ చిత్ర పటా నికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మన ప్రియతమా నేత భారతరత్న స్వర్గీయ భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి రోజున జాతీయ శోక దినంగా పాటిస్తారు. ఆగస్టు 20, 1944న ముంబైలో జన్మించారు. 1984 నుండి 1989 వరకు ప్రధానమం త్రిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారు. అదే విధంగా రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నికి ఆర్కి టిక్ట్గా పేరువొందారు కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగాల్లో విప్లవాత్మకంగా మార్పులు తీసుకొచ్చారు అతని మరణం భారతదేశ చరిత్రలో ఒక మహత్తర నష్టంగా పరిగణించబడుతుంది. అదే విధంగా భారత దేశంలో కంప్యూటర్లను విస్తృతంగా ప్రవేశపెట్టారు. 1984లో కంప్యూటర్ పాలసీ ప్రకటించి ఐటి పరిశ్రమ లకు బీజాలు వేశారు. ఎంటిఎన్ఎల్ టెలికాం డిపా ర్ట్మెంట్ సోదరులు చేపట్టి ఫోన్ సేవలను మెరుగుపరి చారు. 1980 లోనే ఆర్థిక స్వేచ్ఛకు మార్గం సిద్ధం చేశారు. 1991 సంస్కరణలకు పునాది వేశారు. 1985లో ఎస్‌పిఏజిరెసి స్థాపనకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నిర్మాతగా గుర్తించ బడ్డారు. ఆయన విధానాలకు 1990లో ఆర్థిక సంస్క రణకు మార్గదర్శకమయ్యాయి. రాజీవ్ గాంధీ అంటే మార్పు యువశక్తి ఆధునిక భారతదేశ స్వప్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యాణయ్య, తూడి భగ వాన్ రెడ్డి, మసిరెడ్డి, వెంకటరెడ్డి, చాద మల్లయ్య, కోడెల నరేష్, ఎంపెల్లి వీరాస్వామి, సమ్మయ్య, కారు పోతుల నర్సయ్య, నాగార్జున పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగానికి వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్ట్



ప్రజాపక్షం/నర్సంపేట : తెలంగాణ రైతాంగానికి వరప్రదాయని కాళే శ్వరం ప్రాజెక్ట్ అని, కాళేశ్వరం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర పన్ను తున్నాయనిమాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట లో ఏర్పాటుచేసినసమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిల కుట్రలను చేదిస్తూ అనుభవజ్ఞులైన నిపుణులచే రూపొందిం చిన సమగ్ర నివేదికను నేడు బిఆర్ఎస్ పార్టీ తెలం గాణ ప్రజల ముందు, రైతాంగం ముందు ఉంచు తుందని, మేధావులు, విద్యావంతులు, బుద్ధి జీవులు, ప్రజలు రైతన్నలు, యువత ఈ నివేదికను చదివి వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ డామేజ్ జరిగితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం, దుర్నీతి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, ఇటీవల జరి గిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చిన ఆదరణను చూసి, సభ కోసం లక్షలాదిగా తరలివచ్చిన యువత, రైతాంగాన్ని చూసి ఓర్వలేక వారిని కేసీఆర్ నుండి దూరం చేసే కుట్రలో భాగంగా ఈ దుష్ప్రచారానికి తెర లేపారన్నారు. కాళేశ్వరం విచా రణలో పిసిఘోష్ కమిషన్ గడువు ముగిసిందని ప్రకటించిన, కుట్రపూరితంగా తిరిగి రెండు నెలలు పెంచి వెంటనే గడియాల్లో నిర్ణయం తీసుకుని కేసీఆ ర్‌కి, హరీష్ రావుకి నోటీసులు పంపించడం ఈ కుట్రలో భాగమే అని తెలంగాణ ప్రజలు, తెలం గాణ రైతాంగం మేధావులు ఆలోచించాలన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ

ప్రజాపక్షం/నర్సంపేట : లీడ్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ, ఆంగ్ల భాషా నైపుణ్యం ఇప్పుడు ఎంతో అవసరమని లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు, ఇంగ్లీష్ అధ్యాపకులు కాసుల రవి కుమార్ అన్నారు. సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశంలో కాసుల రవికుమార్ స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించబడు తున్న సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశానికి లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు, ఇంగ్లీష్ అధ్యాపకులు కాసుల రవికుమార్ హాజరై విద్యార్థులకు నేటి పోటీ యుగంలో ఆంగ్లం ప్రాధాన్యతను వివరిం చారు.భాష ఏదైనా అర్థం చేసుకుంటూ చదవడం



ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. తను రూపొం దించిన గ్లోబల్ ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాన్ని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర్, కరాటే మాస్టర్ రచ్చ శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి




ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి పురస్కరించు కొని ఎంజీఎం ఆస్పత్రి సర్కిల్లోని రాజీవ్ గాంధీ విగ్ర హానికి పూలమాలవేసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ , మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మా వతి, భాస్కర్, టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా టెక్నాలజీ రంగాన్ని గ్రామాలకు పట్టణా లకు నేరుగా రాజీవ్ రోజ్గార్ నిధులను పంపించి గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ కే దక్కుతుందన్నారు. గాంధీ కుటుంబం దేశ ప్రజల కోసం ప్రాణం త్యాగం చేసిన కుటుంబమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, మబ్బు ప్రవీణ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాష పాక సదానందం, మడి పల్లి కృష్ణ, సకినాల రజనీకాంత్, కత్తెరశాల వేణుగో పాల్, రమేష్, నారగోని స్వప్న మురళి, కార్పొరే టర్లు తేజస్వి శిరీష్, వస్కుల బాబు, కావేటి కవిత, బాల్నే సురేష్, భోగి సువర్ణ సురేష్, గుండు చందన పూర్ణచందర్, ముష్కమల్ల అరుణ సుధాకర్, పోషాల పద్మ స్వామి, చింతాకుల అనిల్, కాంగ్రెస్ నాయ కులు సంపత్, యాకూబ్ పాషా, మోసిన్ సతీష్, పద్మ జనార్దన్, కత్తెరసాల శ్రీధర్, కోడెం శివకృష్ణ, జీవన్ ధనలక్ష్మి , రాజమణి, సుమారు 200 మంది పైగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విత్తన షాపుల తనిఖీ



ప్రజాపక్షం/నెక్కొండ : వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పాలు విత్తన షాపులను ఆకస్మికంగా జిల్లా విత్తన ట్రాన్స్ఫోర్ట్ అధికారులు, నెక్కొండ పోలీసులు, సంయుక్తంగా తని ఖీలు నిర్వహించారు. రాబోయే విత్తన సీజన్లో రైతులకు నకిలీ విత్త నాలు అమ్మకుండా నివారణ కోసం ఈ తనిఖీలు నిర్వహిం చారు.తనిఖీల్లో షాపుల లోని స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్స్ విత్తన వారికి సంబంధించిన అనుమతి పత్రాలు పరిశీలించారు. ముఖ్యంగా విత్తన లాట్ నెంబర్లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో విత్తన ట్రాన్స్ఫోర్ట్ ఏడిపి దామోదర్ రెడ్డి, నెక్కొండ సిఐ సన్నాయిల శ్రీని వాస్, ఎస్సై మహేందర్, వ్యవసాయ అధికారులు కృష్ణ, గోపాల్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

## పిడుగు పాటుతో పాడిగెద మృతి

ప్రజాపక్షం/నెక్కొండ : వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్ పేట్ గ్రామంలో బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రావడంతో పిడుగు పడింది ఈ పిడుగుపాటుకు చిలుపురు సాంబయ్య అనే రైతు పాడి గేదె పిడుగు పాటుతో అక్కడి కక్కడే మృతి చెందింది. పాడి గేదె విలువ సుమారు 70 వేల రూపా యలు ఉంటుందని రైతు బోరున విలపించాడు.

## గోకా రామస్వామికి చిత్ర కళామిత్ర అవార్డు

ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట పట్టణానికి చెందిన వన ప్రేమి, పర్యావరణ వేత్త, చిత్ర కారుడు అయిన గోకా రామస్వా మిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కోనసీమ, అమలాపురం లో జరి గిన 35 వ జాతీయ చిత్ర కళ ప్రదర్శనలో గోకా రామస్వామి చెక్కిన శిల్పాలకు ఆంధ్రప్రదేశ్ ఎంఎల్ఏ, మాజీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప చిత్ర కళా మిత్ర అవార్డు ప్రధానం చేశారు. ఈ చిత్ర కళ ప్రదర్శన లో వివిధ రాష్ట్రాల నుండి 100 మంది కళాకారులు పాల్గొన్నారు. గోకా చెక్కిన శిల్పాలు సందేశా త్మాకంగా ఉన్నాయని సంస్థ వ్యవస్థాపకులు కొరసాల సీతారామ స్వామి కొనియాడారు. రాష్ట్ర పతి, ప్రధాన మంత్రుల ప్రశంసలు పొందిన గోకా రామస్వామి యునెస్కో న్యూ ఢిల్లీ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. పొయ్యిలోకి వెళ్లే కర్రలను మూర్తులుగా చిత్ర కళతో తయారు చేస్తున్న తెలంగాణా రాష్ట్రానికి చెందిన గోకా రామ స్వామిని అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత...

ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ లో గల నిరుపేద కుటుంబానికి చెందిన బుదు గుల పిచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కన్నీరు మున్నీరు అవుతున్న బాధిత కుటుంబాన్ని శ్రీరామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడీష నాగా రమేష్ విషయం తెలుసుకొని 25 కేజీ ల బియ్యాన్ని ఆర్థిక సహాయం ట్రస్ట్ సభ్యుల ద్వారా వారి కుటుంబ సభ్యులైన భార్య కాంతమ్మ కొడుకు రమేష్ కు అందజేశారు.

## ఆత్మీయ పలకరింపు

**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు(లక్ష్మణ్‌బాబు)ని ఏటూరునాగారం మండల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. హైదరాబాద్‌లో ఇటీవల ఎర్నియ సర్జరీ చేయించుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబుని హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏటూరునాగారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వావిలాల ముత్తయ్య, ఎర్రల్ల సారయ్య, బాసాని శేఖర్, దేపాక శ్రీరామ్, వావిలాల రాంనర్సయ్య, అందే రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి ధారణ

**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** ఏటూరునాగారం రామాలయం చైర్మన్ ఆలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొండగట్టుకు భద్రాచలంకు బయలుదేరిన వందమంది ఆంజనేయ స్వామి మాలదారులు, రామాలయంలో మార్మోగిన ఆంజనేయస్వామి శరణుఘోష, పెద్దయెత్తున తరలివచ్చిన ఆంజనేయస్వామి మాలదారుల కుటుంబ సభ్యులు, ఇరుముడిని ఎల్లాప్రడగ నాగేశ్వరరావు స్వాములకు కట్టి నియమ నిబంధనలను వివరించారు. గురుస్వాములు రామాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మిస్సింగ్ కేసు నమోదు

**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన తేజావత్ బద్రు తండ్రి సక్రు పంతులు తండా వయసు 40 సంవత్సరాలు మంగళవారం నుండి కనిపించడం లేదని ఆయన భార్య పోలిస్ స్టేషన్ ల్లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా ఆచూకి తెలిస్తే గూడూరు పోలీస స్టేషన్ నెంబర్ కు 8712656963 సీఐగూడూరు 8712656962 ఎస్సై 8712656962 నెంబర్స్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## మెపా పిలుస్తోంది రండి.. సభ సక్సెస్ చేద్దాం..

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో జరుగనున్న ముదిరాజ్ సింహ గర్జన చైతన్య ర్యాలీని విజయవంతం చేయడానికి చేయి చేయి కలుపుదాం కలిసికట్టుగా సమిష్టి కృషితో సభను సక్సెస్ చేద్దామని, ప్రతి గడప నుండి సభకు వెళ్దామని, ముదిరాజ్ ల బలం బలగాన్ని చూపిద్దామని మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రవి ముదిరాజ్ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ మన హక్కులను సాధించడానికి,రాజకీయ పార్టీలకు ఓట్లప్పుడే మనం గుర్తుకు వస్తున్నామని,ఆ తర్వాత మనం నాయకులకు గుర్తుకు రావట్లేదని,ముదిరాజ్ లకు అధిక ప్రాధాన్యం ఇవ్వట్లేదని,ముదిరాజ్ లను బిసి ఏ లో చేర్చాలని డిమాండ్ చేశారు. మేమెంతో మాకంత రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలని 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు ఇవ్వాలని,రాబోయే స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లకు టికెట్స్ కేటాయించాలని తెలిపారు.

## అన్ని దానాలలో అన్నదానం మహాదానం

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలం నల్లగుంట గ్రామంలోని శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం మండల ఎమ్మార్వో హనుమాన్ మాలధారణ స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హనుమాన్ మాలధారణ స్వాముల ఆశీర్వచనాలను, తీర్థ ప్రసాదాలను తాసిల్దార్ గిరిబాబు తీసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన మహా అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్న వితరణ ను తాసిల్దార్ గిరిబాబు,గ్రామ పెద్దలు మందల వెంకటరమణ రెడ్డి లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ అన్నదానం అన్ని దానలో మహాదానం అని తెలిపారు. మహా అన్నదానంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలియజేశారు.అన్నదానం కార్యక్రమం కు సహకరించిన ములుగు జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు,అలాగే సహకరించిన ఇతర దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు మాలధారణ స్వాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు నాగుల రవి, రామగిరి శ్రీనివాసు, పెంద్రెడ్డి సంజీవరెడ్డి, గట్టు ప్రశాంత్,బోజ్జం సత్యపాల్ రెడ్డి,బండి దేవేందర్,పర్ష సురేష్, చిమ్మనపల్లి రమేష్, అజ్మీర్ రమేష్, ఆలేటి సతీష్, గంప వెంకటేష్, కాంతారావు సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణం చేపట్టాలి...

### భద్రాచలం ఎమ్మెల్యేకు వినతి పత్రం



**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ధర్మవరం, చెరుకూరు గ్రామాల మధ్య పంచాయతీరాజ్ రోడ్డు,అటవీశాఖ అధికారుల అభ్యంతరాలతో సుమారు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు పనులు నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆ రహదారి పూర్తిగా ధ్వంసం అవడంతో ప్రయాణికులు నిత్యం అష్ట కష్టాలు పడుతున్నారని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కు చెరుకూరు, చింతూరు, ధర్మవరం,పేరూరు గ్రామాల ప్రజలు ఆ రహదారికి వెంటనే అనుమతులు ఇప్పించి నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్పందించి ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రహదారి నిర్మాణ పనులు చేపట్టే విధంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు రమేష్, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితా సమాచారాం ఇవ్వాలని ధరఖాస్తు

**ప్రజాపక్షం/వాజేడు :** మండలం లోని మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితా ఇవ్వాలని సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ విజయ కు బుధవారం దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ, మండలంలో 17జీపీ లకు గాను, మినహా మిగిలిన 16 జీపీ లకు సంబందించిన మండలం లో ఎంపిక చేసిన లబ్దిదారుల పేరు, ఊరు, గ్రామపంచాయతీ లబ్ధిదారుల ప్రస్తుతం నివసిస్తున్న ఇల్లు, పూరిగుడిసేన, పాల్థిన్ పైకప్పు, రేకుల ఇల్లు, చుట్టూ మట్టిగోడా, ఇటుక గోడనా అని ఈ వివరాలు ఇవ్వాలని అడగటం జరిగిందని, వీటితో పాటు గతం లో పెసా గ్రామ సభలలో ఆమోదం పొందిన అర్హులైన లబ్ధిదారుల జాబితా కూడా మండలం లోని 17



పంచాయితీ లకు గాను జీపీ మినహా మిగిలిన 16 గ్రామ పంచాయితీ లకు సంబందించిన జాబితా ఇవ్వాలని అన్నారు. మండల స్థాయి జాబితా ఇచ్చిన అనంతరం ప్రజలను సమీకరించి ప్రత్యక్ష ఆందోళనకు పునుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జేజ్జరి దామోదర్, బచ్చల కృష్ణబాబు, కుర్సం ప్రవీణ్ పాల్గొన్నారు.

## శిక్షణలో నేర్చుకున్న మెళకువళను తరగతి గదిలో వినియోగించాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఉపాధ్యాయుల శిక్షణలో నేర్చుకున్న మెళకువళను తరగతి గదిలో వినియోగించాలని శిక్షణ కార్యక్రమ రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ బొమ్మెర కుమారస్వామి అన్నారు. బుధవారం మండలంలోని మోడల్ పాఠశాలలో నిర్వహిస్తున్న 5 రోజుల శిక్షణ శిభిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి, కోర్స్ డైరెక్టర్ శ్రీదేవితో కలిసి శిక్షణ నిర్వాహణ వివరాలను తెలుసుకున్నారు. ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. శిక్షణ ద్వారా విద్యార్థులకు మెరుగైన, సులభమైన బోధన అందించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ శిక్షణలో 59 మంది ఉపాధ్యాయులు, 8 మంది మండల రిసోర్స్ పర్సన్స్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్‌పిలు వాగ్య, కిరణ్, బిక్షపతి, శ్రీనివాస్, చంద్రమౌళి, సారయ్య, కరుణాకర్, భద్రులతో పాటు ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది శశిధర్, రాజేందర్, రమేష్, భాస్కర్, శ్రీను, మహేందర్, రజని, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం



**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తుండగా రెండో రోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా రిసోర్స్ పర్సన్ పి లింగమూర్తి శిక్షణ కేంద్రాన్ని సందర్శించి పలు అంశాలను ఉపాధ్యాయులకు వివరించారు.ఆంగ్లం సబ్జెక్టులో మెలకువలు మొదలైన అంశాలలో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్ ఎమ్మార్పీలు సిఆర్పిలు ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం:** కాళేశ్వరంలో బుధవారం సాయంత్ర కురిసిన భారీ వర్షం కారణంగా భక్తుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. వర్షంలో బుధవారం సాయంత్రం తిరుగుతూ సరస్వతి ఘాట్‌ను సందర్శించి భారీ వర్షం నేపథ్యంలో పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అకాల వర్షం కారణంగా రోడ్లపై పడిపోయిన ఫ్లెక్సీలు, బ్యానర్లు భక్తుల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. వర్షం కురిసే సమయంలో గోదావరి వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున భక్తులను త్రివేణి సంగమ నదిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని అధికారులకు సూచించారు.ఒక్కో రూటులో ఒక ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి పడిపోయిన ఫ్లెక్సీలను తొలగించాలని భక్తులు, పౌరులు ఇబ్బంది పడకుండా పంచాయతీ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో జాగ్రత్తలు పాటించాలని, వర్షంతో రహదారులు చిత్తడిగా మారినందున నీటి నిల్వలు లేకుండా వాహనాలు వెళ్ళడానికి వీలుగా స్టోన్ డస్ట్ వేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తులకు అత్యవసర సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాల సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, డిఆర్డిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత ఒకరు అరెస్ట్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** జన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రోవో బిషన్ లక్షిజ్ స్టేషన్ ఖిలివరంగల్ అధికారులు నగరంలో విస్తృతంగా దాడులు చేసి గంజాంచి రూణా వదిన అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకొన్నారు. కొత్తపల్లి గ్రామం జమ్మికుంట మండలం, కరీంనగర్ జిల్లా చెందిన గండికోట వేంకటేశ్వర్లు అను వ్యక్తి మహారాష్ట్ర రాష్ట్రం నుండి మిడు గాంజీయిని తీసుకొని వాచ్చి వరంగల్‌లో అవసరమైన వారికి ఎండు గంజాయిని విక్రయించాడని అక్రమంగా సంపాదిస్తున్నాడు. సమాచారం తెలుసుతున్న పార్ట్ ఎక్సైస్టిజ్ స్టేషన్ ఖిల వరంగల్ అధికారి నించి సిబ్బంది అతనిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 300 గ్రాముల ఎండు గంజాయిని, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసునేని అతనిని రిమాండ్ కి పంపినట్లు ప్రోతో బింషన్ ఎక్సైస్ ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు. ఈ దాడిల ఏ. కబీర్ దాస్, ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాలు ఎత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫడరేషన్(ఎస్ఎఫ్ఐ) భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోందని, నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయన్నారు. అందులో భాగంగానే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గురుకులం ఉందని గుర్తు చేశారు. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుందని తెలిపారు. ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలని, పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందని అన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఈ సందర్భంగా రాజ్ కుమార్ హెచ్చరించారు.

## రాజీవ్ సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బుధవారం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడబిడ్డల వివాహానికి పుస్తెమట్టెలు అందజేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తుడుము సంతోష, లయ్య దంపతుల కుమార్తె సుకన్య వివాహానికి, మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల యాదలక్ష్మి, కనకయ్య దంపతుల కుమార్తె ప్రియాంక వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డిలు పుస్తెమట్టెలను, రూ.5వేలను మల్లవరం సుష్మిత వెంకటేశ్వర్లు రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, రమేష్‌రెడ్డి, చంద్రమౌళి, ఉపేందర్, సూర్య, ఆంజనేయులు, బాలరాజుగౌడ్, సాగర్, తిరుపతి, సందీప్, నర్సింగరావు, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బీసీ వేల్ఫేర్ జిల్లా అధికారి బి రవీందర్, ఎంపీడీవో మల్లిఖార్జున్, జిల్లా కోఆర్డినేటర్ బాల్నె వెంకటమల్లయ్యల ఆధ్వర్యంలో మండలంలోని బచ్చన్నపేట, కొన్నె, ఇటికాల పల్లి, సల్వాపూర్, నాగిరెడ్డిపల్లి, రామచంద్రాపురం, తదితర గ్రామాలలోని కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, శేఖర్, సురేష్, వెంకటేష్, నాయకులు రాజయ్య, పరందామ, పంచాయితి సెక్రటరీ భరత్, బలరాములు, తిరుపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కృత్యాధార బోధన చేయాలి

**ప్రజాపక్షం/కాటారం:** విద్యార్థులకు కృథ్యాదార బోధన చేయాలని జిల్లా విద్యాశాకాధికారి రాజెందర్ అన్నారు బుధవారం మల్హార్, మహాముత్తారం, కాటారం మండలకేంద్రాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనికీ చేసి, వృత్యంతర శిక్షణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ లో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో వినియోగించాలని, విద్యార్థులను పోటీ పరీక్షలకు సమాయతంతవ చేసే విధంగా తీర్చి దిద్దాలని అన్నారు. తరగతి గదిలో ఇంటరాక్టివ ప్లాట ప్యానెల్ బోర్డులను వినియోగించి విద్యార్థులకు సులువుగా బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, మండల విద్యాధికారులు మండల రవిందర్, శ్రీదేవి, లక్ష్మణ్ బాబు, పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34 వర్ధంతి వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ భారతదేశానికి ఆనాడు కంప్యూటర్ టెక్నాలజీ తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రతి పేదవాడు మారుతి కార్ లో తిరగాలని ఆకాంక్ష ఆయనలో ఉండేదని భారతదేశానికి ఎనలేని సేవ అందించిన రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా వాజేడు ప్రభుత్వ దావకానలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద రాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు, సేవాదళ్ మండల అధ్యక్షులు రాణి మేకల రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌరయ్య, కాంగ్రెస్ నాయకులు చెన్నం ఎల్లయ్య, ఎస్.కె ఖాజావలి, అనుముల సంజీవ, చెన్నం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార, ఐటి రంగానికి పునాదులు వేసిన దూరదర్శి, మహానీయుడు రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మాజీ జడ్పిటిసి ఎన్‌కెసి గాంధీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజులు అన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్‌ల ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘుల ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ జడ్పిటిసి ఎన్‌కెసి గాంధీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రఘులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ భారతీయ రాజనీతిజ్ఞుడు, పైలట్, అతను 1984 నుండి 1989 వరకు భారత దేశ ప్రధానమంత్రిగా పనిచేశారని, తన తల్లి అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్య తర్వాత ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించి 40 సంవత్సరాల వయస్సులో అతి పిన్న వయస్కుడైన భారత ప్రధాన మంత్రి అయ్యాడరన్నారు. 1989 ఎన్నికలలో ఆయన ఓడిపోయే వరకు ఆయన సేవలందించారని, ఆపై డిసెంబర్ 1990లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా పదవికి రాజీనామా చేశారన్నారు. తన హత్యకు ఆరు నెలల ముందు రాజీమానా చేశారని, భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసి దూరదర్శి, భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార అని, భారతదేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన మహోన్నత వ్యక్తి భారతరత్న రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు యువజన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో



**ప్రజాపక్షం/గూడూరు:** భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి వేడుకలు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మండల పార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి.బుధవారం దూబూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కోమ్మాలు నాయక్ సుభాష్ రెడ్డి లు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా చిట్టె వెంకన్న కోమ్మాలు నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి ఐటి సేవలు తెచ్చిన ఘనత ఒక్క రాజీవ్ గాంధీకే చెందుతుందని 18 సంవత్సరాల వారికి ఓటు హక్కు కల్పించడం పంచాయతీరాజ్ నవోదయ విద్యాలయాలు లాంటి అనేక పథకాలు రాజీవ్ గాంధీ హయాంలోనే రావడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి బోల్లి మధు చంటి స్వామి ఎండి రసూల్ అర్రెమ్ వీరస్వామి రాసమల్ల యాకయ్య ఎలమందల శ్రీనువాస్ సయ్యద్ సూర గంగయ్య సూర శ్రీను రూపురెడ్డి వెంకట్‌రెడ్డి రాసమల్ల రాములు తదితరులు పాల్గోన్నారు.

## రఘునాథపల్లి లో



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** భారత మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి వేడుకలు బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అండర్‌పాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ భారత దేహానికి చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ చందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అజయ్, జిల్లా నాయకులు మహేందర్‌రెడ్డి, నరేందర్, ప్రభాకర్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరక్టర్లు రమేష్, సిద్దయ్య, బాషమియా, మండల నాయకులు వెంకటరెడ్డి, కొమురెల్లి, బుచ్చయ్య, రవి, శ్రవణ్, మధు, మల్లేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కదారి రవి, తదితరులు పాల్గొన్నారు.

### హనుమకొండలో



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** దివంగత నేత మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం డీసీసీ భవన్ లొ అయన చిత్రపటానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అంతకుముందు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతు రాజీవ్ గాంధీ దేశ సేవకై జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుది శ్వాస విడిచారాని అయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అనంతరం వరంగల్ ఎంజీఎం కూడలిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పుంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చెర్మెన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ డీసీసీ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ, కార్పోరేటర్లు ముఖ్య నాయకులు,మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

### జనగామలో



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** దేశంలో టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్‌గాంధీదేనని మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో భారత రత్న, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు రాంచందర్, శ్రీనివాస్, బాలరాజ్‌గౌడ్, ప్రకాశ్, పవన్‌రాజ్, ప్రకాశ్, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

### బచ్చన్నపేటలో

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** దేశానికి ఆదర్శం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రదాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్దులకు, బాలింతలకు బ్రెడ్, పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, నాయకులు పుష్ప బాలకిషన్, మసూద్, రమేష్, బాపురెడ్డి, శ్రీనివాస్, కిష్టయ్య, రమేష్, బాలరాజు, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, రమేష్, మహిపాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నర్సింగరావు, రవి, ఎల్లారెడ్డి, నర్సిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### కొడకండ్ల లో

**ప్రజాపక్షం/కొడకండ్ల:** దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశ ప్రగతికి మార్గ నిర్దేశకులని పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి అన్నారు. ఆయన 34వ వర్ధంతిని పురస్కరించుకుని కొడకండ్ల మండంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు ఎనలేనివి..

### కార్పొరేషన్ ఛైర్మన్ బాలరాజు



**ప్రజాపక్షం / బాన్సువాడ :** దేశానికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ టెక్నాలజిని పరిచయం చేయడమే కాకుండా దేశంలోఅనేక సంస్కరణలు తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల అవినీతికి కృషి చేసిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కార్పొరేషన్ ఛైర్మన్ బాలరాజు అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలేక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ పనులపై డైరెక్టర్ల సమీక్ష



**ప్రజాపక్షం/మందమర్రి :** సింగరేణి కార్పొరేట్ డైరెక్టర్ ఇ అండ్ ఎం సత్యనారాయణ, కార్పొరేట్ జిఎం ఇ అండ్ ఎం సోలార్ ఎనర్జీ జిఎస్ జానకిరామ్ లు మందమర్రి ఏరియాలోని 67.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. స్థానిక జిఎం జి దేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధికారులు ప్రాజెక్టు వివరాలను ఉన్నతాధికారులకు వివరించారు. ముందుగా జిఎం దేవేందర్ సింగరేణి అధికారులను సత్కరించి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. డైరెక్టర్లు ప్రాజెక్టు పురోగతిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటు జిఎం విజయప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఇ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, కెకె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, డిజిఎం ఐఇడి రాజన్న, తదితర సివిల్ అధికారులు పాల్గొన్నారు.

## సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తాం

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** పదో తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షల కోసం జిల్లాలో 3 కేంద్రాలు ఏర్పాటు చేశామని, జూన్ 3, 4, 5, 6, 11, 12, 13 తేదీల్లో ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు భద్రత, ప్రశ్నపత్రాల తరలింపు, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని, పరీక్ష సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తామని చెప్పారు.

# న్యాయం కోసం భక్తి మార్గం..

### భూ బాధితుల వినూత్న పోరాటం



**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** తమ భూమి హక్కుల కోసం పోరాడుతున్న బాధితులు భక్తిని ఆయుధంగా మలిచారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల శివారు తిలక్ నగర్‌లో వివాదాస్పదమైన సర్వే నంబర్ 290 భూమి సమస్యపై బాధితులు బుధవారం వినూత్న నిరసన తెలిపారు. తమ ఆవేదనను దేవునికి వినిపించేలా, అక్కడి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో 50 మంది స్వాములకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. తమ భూమిని కోల్పోయిన బాధను దిగమింగుతూ బాధితులు భగవంతుని ముందు మొరపెట్టుకున్నారు. స్వామీ, మాకు ధైర్యాన్ని ఇవ్వండి... మా హక్కులు తిరిగి పొందేందుకు దారి చూపించండి అని ప్రార్థించారు. అనంతరం స్వాముల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొని తమ ఐక్యతను చాటారు. న్యాయం జరిగే వరకు తమ శాంతియుత పోరాటం ఆగదని వారు తేల్చి చెప్పారు. ఈ తరహా వినూత్న నిరసన జిల్లాలో జరగడం మొదటిసారి కాగా ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. బాధితులకు న్యాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మిషన్ భగీరథ పైపులైన్ పనులు వెంటనే పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/ బెల్లంపల్లి :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణ పనులను వెంటనే పునరుద్ధరించాలని ఎంసిపిఐ (యు) నాయకులు బుధవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసుల వెంకటేష్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులైన్ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పైపుల నిర్మాణం కోసం బస్తీలో ఇష్టారాజ్యంగా గుంతలు తవ్వి, పనులను నిలిపివేయడం స్థానిక ప్రజలకు ఆటంకంగా మారిందని, దీనివల్ల ప్రతిరోజూ వృద్ధులు, చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడి గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ పనులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని, అదేవిధంగా, బెల్లంపల్లిలోని పార్కులలో సౌకర్యాలు లేక ఆట వస్తువులు విరిగిపోయాయని, దీనివల్ల పిల్లలు సెల్ ఫోన్‌లకు బానిసలై అనేక రోగాల పాలవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

## గుంతలమయమైన రహదారిపై సిపిఎం రాస్తారోకో



అధికారులకు చీమ కుట్టినట్టైనా లేదంటూ ఆగ్రహం

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అదిలాబాద్ ఎక్స్ రోడ్డు దారుణంగా తయారైంది. వర్షపు నీరు, మురికి కాలువల నీరు చేరి రహదారి బురదమయంగా, పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రయాణిస్తున్నా.. రహదారి దుస్థితిని పట్టించుకోవడం లేదని సిపిఎం ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా అని ప్రశ్నిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. రోడ్డు భవనాల శాఖ అధికారులు ఏం చేస్తున్నారు? ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయాలపాలవుతున్నా పాలకులకు, అధికారులకు కనిపించడం లేదా? అని ఆయన నిలదీశారు.

సమాచారం అందుకున్న ఆసిఫాబాద్ సిఐ రవీందర్, ఎస్ఐ ప్రశాంత్ ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. వెంటనే అధికారులతో సంప్రదించి రహదారిని బాగు చేయిస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు రాస్తారోకో విరమించారు. అయితే, తక్షణమే గుంతలు పూడ్చి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని, లేనిపక్షంలో జిల్లా రోడ్డు భవనాల శాఖ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాజేందర్, టికానంద్ మల్లశ్రీ, ఆసిఫాబాద్ మండల బాధ్యులు కార్తీక్, నాయకులు తిరుపతి, నిఖిల్, శ్రావణి, బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి



### * టిఆర్‌టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్ల బిల్లుల సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని తక్షణమే పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల శిక్షణ అనంతరం అత్యవసర సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయులు ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేక ఇల్లు కట్టించుకోలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆత్మక్షోభకు లోనై కన్నీటి పర్యంతమవుతున్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం చొరవ చూపి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర బాధ్యులు రెంటాల రమణారెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు కోల వినయ్, గాజంగి విష్ణు, పచ్చిమట్ల అనిల్ కుమార్, జీవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుడికి రాంపూర్ గల్ఫ్ కార్మికుల సంక్షేమ కమిటీ ఆసరా



**ప్రజాపక్షం/ జన్నారం :** జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు దేవి ప్రభాకర్ క్యాన్సర్‌తో బాధపడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆయనకు అండగా నిలిచేందుకు రాంపూర్ గల్ఫ్ కార్మికుల సంక్షేమ కమిటీ ముందుకు వచ్చింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో ప్రభాకర్‌కు రూ. 22,600 ఆర్థిక సాయం అందజేశారని రాష్ట్ర అధ్యక్షులు కల్లేడ భూమయ్య తెలిపారు. తమ గ్రామానికి చెందిన కార్మికుడు ఆపదలో ఉన్నప్పుడు సంక్షేమ కమిటీ చూపిన మానవత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ అధ్యక్షులు లింగాల వెంకటేష్, కార్యదర్శి ఇజ్రాయెల్, లచ్చన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ వైండింగ్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండల కేంద్రంలో మోటార్ వైండింగ్ యూనియన్ నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. యూనియన్ గౌరవాధ్యక్షుడిగా చారి, అధ్యక్షుడిగా దండవేణి శ్రీధర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఇంతియాజ్, బోర్లాకుంట గంగన్న బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రధాన కార్యదర్శిగా కట్ల నాగరాజ్, కార్యదర్శిగా గూడెపు పవన్ ఎన్నికైనట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. తమపై నమ్మకంతో పదవులు అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల మోటార్ వైండింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## జూన్ 14న జాతీయ లోక్ అదాలత్

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జూన్ 14న జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నాం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. వి. రమేష్ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టు కేసుల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని రకాల సివిల్, క్రిమినల్ కేసులు, ఎక్సైజ్, ఫ్యామిలీ మ్యాటర్స్, ఎన్ఐ, ఇతర సంబంధిత కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టీకాల కార్యక్రమం విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ఈ నెల 28 వరకు జిల్లాలో ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీతారాం తెలిపారు. బుధవారం జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని వ్యాధి నిరోధక నోడల్ అధికారి సంపత్‌తో కలిసి ఆసిఫాబాద్ మండలం అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంకుశాపూర్ ఉపకేంద్రం తెలిగూడలో ఏర్పాటుచేసిన కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతారాం మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. టీకా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ అందించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప పారామెడికల్ అధికారి శ్యాంలాల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.